జిల్లా కలక్టరు వారి కార్యాలయము :: విజయనగరం జిల్లా

విభిన్నప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన , విజయనగరం జిల్లా – 2022-23

రేఖా నెం. A/254/2022/SRD.

తేది.15-03-2023

వివిధ శాఖలలో విభిన్నప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి అవిభాజ్య (ఉమ్మడి) విజయనగరం జిల్లాకు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వు చేయబడిన బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు తేది. 10-04-2023 సాయంత్రము 5 గంటల లోపు ఆహ్వానించడమైనది. దరఖాస్తులను తేది. 27-03-2023 నుండి తేది. 10-04-2023 సాయంత్రం 5 గంటలలోపు స్వీకరించబడును. దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి కనీస వయస్సు తేది. 01-07-2023 నాటికి 18 సంవత్సరములు నిండి ఉండవలెను మరియు గరిష్ట వయస్సు (42+10) 52 సంవత్సరములు దాటి ఉండరాదు. అట్టి దరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్నప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, రూమ్ నెం. 34, కలక్టరు వారి కార్యాలయ సముదాయము, విజయనగరం వారికి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా గాని స్వయముగా గాని అందజేయగలరు. గడువు తేది తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

| క్రమ సంఖ్య | ఉద్యోగముల పేర్ల వివరములు | విద్యార్హతలు | రిజర్వు చేయబడిన కేటగిరి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | దృష్టి లోపం (అంధులు) | బధిరులు (మూగ, చెముడు) | శారీరక విభిన్న ప్రతిభావంతులు (చలన సంబంధం) | మొత్తం |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (8) |
| అ. | గ్రూప్-4 (డి.ఎస్.సి.) పోస్టులు | | | | | |
| 1 | జూనియర్ సహాయకులు | భారత దేశం లోని గుర్తించబడిన ఏదైనా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. | 0 | 1 (జెనరల్) | 2 (జెనరల్) | 3 |
| | | మొత్తం | 0 | 1 | 2 | 3 |
| ఆ | క్లాస్ -4 ( నాన్ డి.ఎస్.సి. ) పోస్టులు | | | | | |
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 0 | 0 | 1 (జెనరల్) | 1 |
| 2 | నైట్ వాచ్ మెన్ | 5 వ తరగతి ఉత్తీర్ణత | 1 (జెనరల్) | 1 (జెనరల్) | 0 | 2 |
| 3 | దోబీ / చెక్లర్ / స్వీపర్ | తెలుగు లేదా ఉర్దూ లేదా ఇంగ్లీష్ లేదా హిందీ చదవడం వ్రాయడం తెలిసి ఉండవలెను | 0 | 1 (జెనరల్) | 0 | 1 |
| 4 | ఏ.ఎన్.ఎం. | ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు ఏ.ఎన్.ఎం. శిక్షణ పొంది ఉండవలెను | 0 | 1 (స్త్రీ) | 0 | 1 |
| | | మొత్తం | 1 | 3 | 1 | 5 |

**గమనిక:** పై పట్టికలో చూపబడిన ఏ.ఎన్.ఎం. పోస్టుకు మూగ చెముడు (మహిళా) అభ్యర్ధులతో పాటు చలన సంబంధ (మహిళా) అభ్యర్ధులు కూడా దరఖాస్తు చేసుకోనవచ్చును. అయితే అర్హత గల మూగ చెముడు (మహిళా) అభ్యర్ధులు లేని పక్షంలో మాత్రమే చలన సంబంధ (మహిళా) అభ్యర్ధుల దరఖాస్తులు పరిశీలింపబడును.

**గ్రూప్ -4 రిక్రూట్ మెంట్ విధానము** : G..O.Ms. No. 133, 135 GA (SER-B) Dept తేది. 12.05.2014 ప్రకారం డిగ్రీలోని మార్కులు మెరిట్ ప్రకారము మరియు సర్వీస్ కమీషన్ / డి.ఎస్.సి. చే. నిర్వహించబడు ఆఫీస్ ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగము పై పరీక్ష నిర్వహించబడును. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారము జూనియర్ సహాయకులు /టైపిస్ట్/ నియామకాలు జరుగుతాయి . G..O.Ms. No. 74 GA(SER-A) Dept తేది. 14+02-2007 ప్రకారము వివిధ పైకల్యాలతో వికలాంగులైన వారి కోసం గ్రూప్-IV సర్వీసులలో బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయడానికి DSC చే అనుసరించబడే రిక్రూట్ మెంట్ ప్రక్రియ విధానం లో వ్రాత పరీక్ష లు మరియు మౌఖిక ఇంటర్వ్యూలు రద్దు చేయబడినాయి.

**క్లాస్ -4 మరియు ఇతర పోస్టులకు ఎంపిక విధానం :** వికలత్వానికి 25 మార్కులు, వయస్సుకు 15 మార్కులు మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీకి 10 మార్కులు గరిష్టంగా కేటాయింపబడును. వీటిలో అత్యధికంగా మార్కులు పొందిన వారిని ఎంపిక చేయుటకు అవకాశము కలదు. ఒక వేల అభ్యర్థులకు సమాన మైన మార్కులు వచ్చినట్లయితే వారిలో వికలత్వ శాతము అత్యదికముగా ఉన్నవారికి అవకాశము కల్పించబడును. వికలత్వ శాతము కూడా సమానముగా ఉన్నట్లయితే అత్యదిక వయసు ఉన్నవారికి అవకాశము కల్పించబడుతుంది.

**సూచనలు :-**

| | |
|---|---|
| 1 | దరఖాస్తు చేసే నాటికి తేది. 01-07-2023 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సంవత్సరములు నిండి ఉండవలెను మరియు గరిష్ట వయస్సు (42+10) 52 సంవత్సరములు దాటి ఉండరాదు |
| 2 | సదరం వైద్య ధృవీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడి శారీరక (చలన), దృష్టి లోపం గల దివ్యాంగులు అయితే కనీస వైకల్యం 40 % మరియు బధిరులైతే (మూగ , చెముడు) 75 % కలిగి ఉండాలి. ఎంపిక సమయములో జిల్లా కమిటీ నిర్ణయము మేరకు అవసరమైన ధృవీకరణ పత్రము ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము స్టేట్ అప్పీలేట్ మెడికల్ బోర్డు విశాఖపట్నం వారికి వైకల్య శాతమును ధ్రువీకరించుటకు పంపబడి , బోర్డు వారు నిర్ణయము మేరకు మాత్రమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీచేయబడును. |
| 3 | దరఖాస్తు చేసుకొనుటకు నోటిఫికేషను ప్రచురించిన తేది నుండి -03-2023 సాయంత్రము 5.00 గంటలలోపు సంబదిత నిర్దిష్ట ధృవపత్రములు అనగా (1) సదరం వైద్య ధృవీకరణ పత్రము, (2) విద్యార్హత ధృవీకరణ పత్రము , (3) ఎంప్లాయిమెంట్ కార్డు, (4) 4 వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ ధ్రువపత్రాలు , (5) స్థిర నివాస ధృవీకరణ పత్రము మరియు (6) పాస్ పోర్ట్ సైజు ఫోటో మొదలగు వాటిని తేది. - 03-2023 సాయంత్రము 5.00 గంటలలోపు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, రూమ్ నెం. 34, కలక్టరు వారి కార్యాలయ సముదాయము, విజయనగరం వారికి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా గాని స్వయముగా గాని అందజేయగలరు. గడువు తేది తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. |
| 4 | ప్రభుత్వ ఉత్తర్వులు Go.Ms. No.52, LET డిపార్ట్ మెంట్ తేది. 19-04-2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేదీనాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాది కార్యాలయము నందు నమోదు చేసుకొని వారు దరఖాస్తు చేసిన వారికి ఎంప్లాయిమెంట్ సీనియారిటీ మార్కులు కేటాయింపబడును |
| 5 | ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన, ప్రతీ పోస్టుకు విడి విడిగా దరఖాస్తు చేసుకొనవలెను. |
| 6 | నిర్ణీత గడువు తదుపరి దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను అంగీకరించబడవు. |
| 7 | నోటిఫికేషను నందు ఆయా పోస్టులకు తెలియజేసిన విద్యార్హతలు అన్నీ, నోటిఫికేషను ఇచ్చే తేదీ నాటికి ఉత్తీర్ణులై ఉండవలెను. మరియు గ్రూప్-4 (DSC) నందు చూపబడిన పోస్టులకు డిగ్రీనందు పొందిన మార్కుల జాబితాను జతపరచవలెను. |
| 8 | గ్రూప్-4 (DSC) నందు చూపబడిన పోస్టులకు కంప్యూటర్ పరిజ్ఞానము కలిగి ఉండవలెను. ఇందులో మెరిట్ లిస్టులోని పై స్థానాలలో ఉన్న అభ్యర్థులకు NIC ద్వారా కంప్యూటర్ టెస్ట్ నిర్వహించబడును. వారు కంప్యూటర్ టెస్ట్ నందు ఉత్తీర్ణులు కాని యెడల మెరిట్ లిస్టి లోని తరువాతి అభ్యర్థికి అవకాశము కల్పించబడును. |
| 9 | అర్హత లేని మరియు అసంపూర్తి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. |
| 10 | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తరువాత అభ్యర్థిని పరిగణనలోనికి తీసుకొనబడును. |
| 11 | G.O.Ms.No. 104 ప్రకారము ధరఖాస్తుదారులైన అందుల (ధ్రుష్టి లోపం) మరియు బధిరులు (మూగ , చెముడు) ప్రత్యేక పాఠశాలలలో చదువుకున్న అభ్యర్థులు వారి తల్లిదండ్రుల స్థానికత ధృవీకరణ పత్రము (ఆయా మండల తహాశీల్దారుచే జారీచేయబడిన ధృవపత్రము) ఖచ్చితముగా జతచేసుకొనవలెను. |
| 12 | సందర్భాన్ని బట్టి ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు. మరియు ప్రకటన రాద్దుపరిచే అవకాశము కలక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారికి కలదు. |

| | |
|---|---|
| 13 | G.O.Ms.No. 2, ప్రకారము శారీరక విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన రోస్టరు పాయింట్ 56 లో సెరిబ్రల్ పాలసీ, లెప్రసీ క్యూర్డ్ , మరుగుజ్జు, యాసిడ్ బాధితులు, మస్క్యులర్ డిస్ట్రోపి వారు కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును. వీరి అందరికీ సదరం వైద్య ధృవీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడియుండవలెను. కనీసం వైకల్యము 40 % కలిగిన వారిని శారీరక ప్రతిభావంతుల క్రింద పరిగణనలోనికి తీసుకోబడును. |
| 14 | ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాలకోరకు ప్రకటన, సూచనలు, నమూనా మరియు దరఖాస్తు చేసుకోను ప్రక్రియ https://www.vizianagaram.ap.gov.in వెబ్ సైట్ నందు చూడగలరు. |
| 15 | ఏ.ఎన్.ఎం. పోస్టుకు మూగ చెముడు (మహిళా) అభ్యర్ధులతో పాటు చలన సంబంధ (మహిళా) అభ్యర్ధులు కూడా దరఖాస్తు చేసుకోనవచ్చును. అయితే అర్హత గల మూగ చెముడు (మహిళా) అభ్యర్ధులు లేని పక్షంలో మాత్రమే చలన సంబంధ (మహిళా) అభ్యర్ధుల దరఖాస్తులు పరిశీలింపబడును. |

కలక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్

విజయనగరం

సంయుక్త కలక్టరు

సహాయ సంచాలకులు

# విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రత్యేక నియామకాలు

**ధరఖాస్తు** మార్చి, 2023

అభ్యర్థి పాస్‌పోర్ట్ సైజు ఫోటో

జిల్లా కలక్టరు, విజయనగరం జిల్లా వారికి,

........................................................ ఉద్యోగము (గ్రూప్ కోడ్ .......) కొరకు ధరఖాస్తు

| వైకల్య తరగతి : ( ✔ ) | అంధులు | | బధిరులు | | శారీరక వికలాంగులు | |
|---|---|---|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 1) | అభ్యర్థి పూర్తి పేరు (ఇంటి పేరుతో సహా) | : | |
| 2) | తండ్రి పేరు | : | |
| 3) | వివాహిత మహిళ అయినచో భర్త పేరు | : | |
| 4) | పుట్టిన తేది | : | వయస్సు (నిండిన సం॥లు) |
| 5) | వైకల్య శాతం (సదరం సర్టిఫికెట్ ప్రకారం) | : | |
| 6) | సొంత జిల్లా | : | |
| 7) | ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు పూర్తి చిరునామా పిన్ కోడ్‌తో సహా | : | |
| 8) | విద్యార్హతలు :<br>(ఎ) సాధారణ విద్యార్హతలు (అకడమిక్) | : | |
| | (బి) సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) | : | |
| 9) | ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ తేది. | : | సీనియారిటీ (నిండిన సం॥లు) |

10) సాధారణ విద్యార్హతలకు సంబంధించి చదివిన పాఠశాల / కళాశాల / సంస్థల పేర్లు (స్టడీ సర్టిఫికెట్ జతపరచవలెను)

| పాఠశాల / కళాశాల / సంస్థ పేరు, గ్రామం / మండలం / జిల్లా | ఉత్తీర్ణమైన నెల, సంవత్సరం | తరగతి / కోర్సు |
|---|---|---|
| | | 1వ తరగతి |
| | | 2వ తరగతి |
| | | 3వ తరగతి |
| | | 4వ తరగతి |
| | | 5వ తరగతి |
| | | 6వ తరగతి |
| | | 7వ తరగతి |
| | | 8వ తరగతి |
| | | 9వ తరగతి |
| | | 10వ తరగతి |

11) నోటిఫికేషన్‌లో పేర్కొన్న సాధారణ / సాంకేతిక అర్హత పరీక్షల కు సంబంధించిన మార్కుల వివరములు :

| వివరము | వ్రాసిన పరీక్ష | గరిష్ఠం మార్కులు | పొందిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| సాధారణ విద్యార్హత (అకడమిక్) | | | | |
| సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) (వర్తించినచో) | | | | |

12) జత పరచిన ధృవప్రతములు ( ✔ )చేయండి

| | |
|---|---|
| 1) పుట్టిన తేది | |
| 2) సదరం సర్టిఫికెట్ | |
| 3) స్థిరనివాసం | |
| 4) ఎంప్లాయిమెంట్ కార్డు | |
| 5) స్టడీ సర్టిఫికెట్లు (పై జాబితా ప్రకారం) | |
| 6) రేషన్ కార్డు | |
| 7) ఆధార్ కార్డు | |

సాధారణ విద్యార్హతలు (అకడమిక్) జతపరిచిన ధృవపత్రములు వ్రాసి ( ✔ ) చేయాలి.

| | |
|---|---|
| 1) | |
| 2) | |
| 3) | |

సాంకేతిక విద్యార్హతలు (టెక్నికల్) జతపరిచిన ధృవపత్రములు వ్రాసి ( ✔ ) చేయాలి.

| | |
|---|---|
| 1) | |
| 2) | |
| 3) | |

ధరఖాస్తులో తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు వాస్తవమేనని, ఏ మెడికల్ అథారిటి చేత నేను ప్రభుత్వ సర్వీసుకు అనర్హుడని ఎప్పుడూ ప్రకటించబడలేదని ధృవీకరిస్తున్నాను.

| | |
|---|---|
| ఫోన్ /మొబైల్ నెంబర్ | |
| ధరఖాస్తు తేది | |

ధరఖాస్తుదారు సంతకం